BALAGAM TV
బలగం
BALAGAM
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ శనివారం 01 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 4

## తెలంగాణకు మరో ఎయిర్‌పోర్టు..

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ కు లేఖ ద్వారా తెలియజేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు.

వరంగల్ మామునూరు విమానాశ్రయానికి అనుమతి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి అలాగే ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

## శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి



- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- రక్షణ రంగంలో భారత్‌ను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హైదరాబాద్‌లో విజ్ఞాన్ వైభవ్ ప్రారంభం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. గ్లోబల్ లీడర్ షిప్‌లో యువతదే కీలక పాత్ర అని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని విజ్ఞాన్ వైభవ్-2025ను సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. సైన్స్ అండ్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ఈ శాఖకు తాను మంత్రిగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నాన్నారు. మానవుని మేధ సంపత్తు చాలా గొప్పదని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రక్షణ శాఖలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం కొత్త ఒరవడిని సృష్టిస్తోందని పేర్కొన్నారు. దేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోందన్నారు. అన్ని రంగాల్లో భారత్ అగ్రగామిగా మారుతోందని చెప్పారు.

యూపీఐ లావాదేవీలలో భారత్ అగ్రగామిగా ఉందన్నారు. గతేడాది అంటే.. 2024లో భారత్‌లో మాత్రమే రూ. 171 బిలియన్ల లావాదేవీలు జరిగాయని వివరించారు. ఈ మొత్తం లావాదేవీల విలువ రూ. 2.45 లక్షల కోట్ల రూపాయిలని ఆయన సోదాహరణగా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్‌లో మనం ముందంజ వేయాల్సి ఉందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. హార్డ్‌వేర్ నుంచి సాఫ్ట్‌వేర్‌కు యుద్ధం పెరుగుతున్నదన్నారు. ఈ దృక్కోణం నుంచి కూడా.. సైన్స్ అండ్ టెక్నాలజీలో ముందుకు సాగడం ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో ప్రవేశించే ముందు సైన్స్ విద్యార్థిగానే కాకు.. సైన్స్ ప్రొఫెసర్‌గా పని చేసినట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అంతకు ముందు గచ్చిబౌలి స్టేడియంలో అబ్దుల్ కలాం, సీవీ రామన్ విగ్రహాలకు పూలమాలలు వేసిన కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తోపాటు సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు.

రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ౧ చెప్పారు. ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు. దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారిని కోరారు. "తెలంగాణ రాష్ట్రం.. ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిథాని, హెచ్ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి.

దేశ రక్షణ రంగానికి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ

మిగితా 2వ పేజీలో




## 10లోగా నామినేటెడ్ పోస్టుల భర్తీ

- కష్టపడినవారికి గుర్తింపు
- సీఎం రేవంత్‌రెడ్డి
- టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు మార్కెట్ కమిటీలు, ఇతర నామినేటెడ్ పోస్టులను మార్చి 10లోగా భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇన్ చార్జి మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం గాంధీ. భవన్లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమా వేశంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీఐలోపేతం, ఏఐసీసీ ఇచ్చిన కార్యక్రమాల నిర్వహణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపు అంశాలపై చర్చించారు. పార్టీ, ప్రభుత్వానికి మంచి తెచ్చేలా చేపట్టాల్సిన చర్యలను కాంగ్రెస్ శ్రేణు ఒటకు దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వం, పార్టీలో పదవులు వచ్చిన వారిలో కొందరు తమ పనితీరును మెరుగుపర్చుకో వాల్సిన అవసరం ఉందని రేవంత్ పేర్కొ ఉన్నారు. పదవులు వచ్చిన వారంతా పార్టీ కోసం కష్టపదాల్సిందేనన్నారు. పనితీరు సరిగా లేని వారికి రెన్యూవల్ ఉండదని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వ నిర్ణయాల్లో ఏదైనా లోపాలు, తప్పిదాలు ఉంటే టీపీసీసీ చీఫ్ , తనదృష్టికి తీసుకురావాలన్నారు పాలన పరం గా జరిగిన మంచిని మైక్ లోచెప్పాలన్న సీఎం.. చెడును చెవిలో చెప్పాలని విజ్ఞప్తిచేశారు. ప్రభు త్వ నిర్ణయాల్లో పీసీసీ కార్యవర్గ సభ్యులు క్రియా శీలకంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వకార్యథ మాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా పార్టీలో గుర్తింపు ఉండటంతోపాటు పదవులు కూడా వరిస్తాయని. నామినేటెడ్ పోస్టులు కూడా అలాంటి వారికే ఇస్తామని చెప్పాడు. సమర్థులైన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశ

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను మీనాక్షిసమన్వయం చేశారని తెలిపారు. తమ ప్రభు త్వం ఇప్పటి వరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం రూ. 4.200కోట్లు ఖర్చు చేసిందన్నారు. 50 లక్షల కుటుంబాల రు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఆం దిస్తున్నామని చెప్పాడు. రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల గుటుల వానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంది స్తున్నామన్నారు. మన సక్సెస్ స్టోరిని మనమే చెప్పుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తమ ప్రభుత్వంకు గజన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచించని సీఎం తెలిపారు. తామంతీసుకున్న ఈ నిర్ణయా న్ని విమర్శకులు కూడా అభినందిస్తున్నారని చెప్పారు

తాము దేశానికి ఒక కొత్త మోడల్ ను క్రియేల్ చేస్తున్నామన్నారు. ప్రధానమం త్రి సరేంద్ర చూడిన గద్దె దించి రాహుల్: గాంధీని ప్రధానికి వేసే వరకు ప్రతి కార్యకర్త నాయకుడు సైనికుడిలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ పట్టుదల తోనేకులగణన ఎస్సీ ఉపకులాల వర్గీకర చేయగలిగామని చెప్పారు. రాష్ట్రంలో అదినా ంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొనే ఉంకెన్ని. చేయవచ్చో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల కోసం గ్రామగ్రామాన తిరుగుతున్ను. రాహుల్ గాంధీన ప్రధానిని చేసేవరకు చిత్ర. మందొద్దని సూచించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎకటనాగా పనిచేయాని రేవంత్ అన్నారు.

## చికెన్ విషయంలో అపోహలు వద్దు

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

చికెన్, కోడిగుడ్ల విషయంలో సోషల్‌మీడియాలో సృష్టించే అపోహలను నమ్మవద్దని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా పౌల్ట్రీ రైతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చికెన్ అండ్ ఎగ్ మేళాలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాగా ఉడకపెట్టిన చికెన్ తింటే ఎలాంటి వైరస్ సోకదని స్పష్టం చేశారు.పౌల్ట్రీ రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం మక్కలు, విద్యుత్ సబ్సీడీపై ఇచ్చిన విషయాన్ని హరీశ్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పౌల్ట్రీ రైతులను పట్టించుకోవడం లేదని తెలిపారు. గతంలో ఇలాగే చికెన్‌పై అపోహలు వస్తే కేసీఆర్‌తో పాటు ప్రజాప్రతినిధులు అందరూ చికెన్ తిని ఆ అపోహలను దూరం చేసిన ప్రజలకు నమ్మకం కలిగించామని చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమేనని తెలిపారు.70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడకపెడితే ఎలాంటి వైరస్ ఉండదని ప్రపంచ ఆరోగ్య సంస్థనే చెప్పిందని తెలిపారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రైస్, రోటీ కంటే చికెన్, గుడ్డే ఆరోగ్యానికి మేలు అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద పౌల్ట్రీ సిద్దిపేట జిల్లాలోనే ఉందన్నారు. చికెన్ తింటే ఎలాంటి హాని లేదని.. తాను కూడా చికెన్ తింటున్నానని.. మీరందరూ కూడా తినండని సూచించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటన విషాదాంతం..?



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో


నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం.. విషాదాన్ని మిగిల్చినట్లు తెలిసింది. ఆ సోరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు వారం రోజుల నుంచి రాష్ట్రం, కేంద్రంలోని ప్రత్యేక బృందాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని సమాచారం. సొరంగంలో కూలిన పైకప్పు. ఆ తర్వాత మొదలైన నీటి ఊట కలిసి తీవ్ర బురదగా మారి అందులో చిక్కుకున్న ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజినీర్లను జీవ సమాధి చేసింది. ఆక్సిజన్ అందించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేసినా.. లోపల గాలి. తీవ్రత, నీటి వీపీజీతో అందులో చిక్కుకున్న వారందరూ మృతి చెందారు. కాగా టన్నెల్ లో గల్లంతైన 8 మందిలో ఐదుగురు. సజీవ సమాధి అయినట్లు నేషనల్ జియోపిజికల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ చర్యలు చేస్తుండగా శుక్రవారం విషాదంగా ముగిశాయి.

(ఎన్జీఆర్) (గ్రౌండ్ పెన్నబ్రేటింగ్ రాబాద్ (జీపీఆర్) బృందాలు శుక్రవారం గుర్తిం చాయి. ఆ మృతదేహాలు మట్టిలో మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు నిర్ధారణకు వచ్చాయి. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ టూట్ (ఎన్జీఆర్ 2) రంగంలోకి దిగింది భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తోంది. ప్రత్యేక నిపుణులతో రెండు బృందాలను నియమించింది. దీంతో

మిగితా 2వ పేజీలో

## పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. యూరోపియన్ యూనియన్ బృందం ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. ఈ సమావేశంలో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని విందు సమావేశానికి హాజరైన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందానికి వివరించారు. తెలంగాణలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదిక సమ్మిట్‌లో పాల్గొనడం ప్రారంభించామని, గత రెండు ఎడిషన్లలో తెలంగాణ రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం రూపొందిస్తున్న పాలసీలకు పెట్టుబడిదారుల నుంచి విశేష మద్దతు, విశ్వాసానికి దావోస్‌లో కుదిరిన వ్యాపార ఒప్పందాలు నిదర్శనమని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు తమ వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలను అభివృద్ధి చేసుకునేందుకు భారతదేశంలోని రాష్ట్రాలతో నేరుగా పని చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించాల్సిందిగా యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సులను కోరారు. యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వర్గాలకు తెలంగాణను పరిచయం చేయడానికి యూరోపియన్ యూనియన్ అధ్యక్షుని సహకారం ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో ప్రెసిడెంట్ సంజీవ్ పురి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

## హెల్త్ టూరిజం పాలసీని తీసుకురానున్నాం

- ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు గోప్యత కోసం చట్టం
- వెయ్యి ఎకరాల్లో స్పెషలైజేషన్ క్యాంపస్ నిర్మాణం
- పద్మవిభూషణ్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

ప్రపంచంలో ఎవరికి ఏ వైద్య సహాయం కావాలన్నా అందించే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకోవాలన్న దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్న వారికైనా అవసరమైన వైద్య సహకారం అందించడానికి వీలుగా సమగ్ర హెల్త్ టూరిజం పాలసీని తీసుకురానున్నట్టు తెలిపారు. పద్మ విభూషణ్ అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఏఐజీ హాస్పిటల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి గారిని సత్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ… "అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అన్ని రకాల సౌకర్యాలతో విమానాశ్రయానికి సమీపంలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించాం. ఆ క్యాంపస్‌లో అన్ని రకాల స్పెషలైజేషన్స్, వైద్య సేవలు అందించడానికి ఆయా సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఫార్మా రంగంలో ప్రపంచంలోనే 35 శాతం బల్క్ డ్రగ్ తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతోంది. కోవిడ్ విపత్తు సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా వ్యాక్సిన్ తెలంగాణ నుంచి సరఫరా అయింది. ఎవరికి ఏ వైద్య సహాయం కావాలన్నా తెలంగాణ రాష్ట్రం ఆ స్థాయికి రావాలి. ఆ లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకురాబోయే పాలసీ రూపకల్పనలో డాక్టర్ నాగేశ్వరరెడ్డి సహకారం కావాలి.

రాష్ట్రంలో ఉండే ప్రతి పౌరుడికి డేటా ప్రైవసీతో కూడిన డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. తద్వారా ఒక వ్యక్తి హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు ఆ వ్యక్తి అంతకుముందు ఎలాంటి వైద్యం తీసుకున్నాడు. ఎలాంటి చికిత్సలు జరిగాయి. ఎలాంటి మందులు వాడారన్న సమగ్రమైన సమాచారాన్ని డిజిటిల్ హెల్త్ కార్డులో నమోదవుతుంది. ఒకప్పుడు వైద్య చికిత్స కోసం విదేశాలకు వెళ్లేవారు. ఇప్పుడు హైదరాబాద్‌కు వస్తున్నారు. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే వారి కోసం హైదరాబాద్‌కు నేరుగా విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. అలా వచ్చే వారి కోసం విడిగా కౌంటర్లు పెట్టి వారికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని అనుకున్నాం.

పేదలకు ఉచిత వైద్యం అందించాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచాం. గడిచిన ఒక్క ఏడాది కాలంలోనే నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ కింద 900 కోట్ల రూపాయలు అందించాం. నాలుగు దశాబ్దాలకు పైగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గారు ఇక్కడి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వారు దీన్ని బాధ్యత అనుకున్నందునే ఇంత గొప్ప గౌరవం దక్కింది. వారికి భారతరత్న రావడానికి ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుంది" అని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ , ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, శాసనసభ్యులు గడ్డం వివేక్ గారు, డాక్టర్ పీఎస్ రెడ్డి, డాక్టర్ విష్ణు రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో


రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి ఎప్‌సెట్(ఇఎపిసెట్) ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం (మార్చి 1) నుంచి ప్రారంభం కానుంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కావాల్సిన ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వాయిదా పడింది. ఒక పేపర్‌కు హాజరయ్యే విద్యార్థులు రూ.900 ఫీజు ఉండగా, ఎస్‌సి ఎస్‌టి వికలాంగులకు రూ.500, రెండు పేపర్లకు హాజరయ్యే విద్యార్థులు రూ.వెయ్యి, ఎస్‌సి ఎస్‌టి వికలాంగులకు రూ.1800 చెల్లించాలి. ఏప్రిల్ ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

టిజి ఎప్‌సెట్(ఇఎపిసెట్) దరఖాస్తులు ఈసారి దరఖాస్తులు తగ్గే అవకాశాలు ఉన్నాయి. వృత్తి విద్యా కోర్సులలో రాష్ట్రంలో 15 శాతం సీట్లకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించిన నేపథ్యంలో కేవలం తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోనున్నారు. గత కొన్నేళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఏటా మూడు లక్షలకుపైగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈసారి 2 నుంచి 3 లక్షల లోపే దరఖాస్తులు ఉండే అవకాశం ఉంది. గత ఏడాది ఎప్‌సెట్ పరీక్షకు 3,54,803 మందికి దరఖాస్తు చేసుకోగా, ఇంజినీరింగ్ విభాగానికి 2,54,543 మంది, అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి 1,00,260 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.ఈసారి ఎప్‌సెట్ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గనున్నట్లు తెలుస్తోంది.

## మార్చి 3 నుంచి ఎల్ఆర్ఎస్ !

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూం

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 3 నుంచి ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగం పుంజుకోనుంది. పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు (ఎల్ఆర్ఎస్) సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం వరకు రాయితీ ఇస్తుండటంతో ప్లాట్ల యజమానులకు భారీ ఊరట కానుంది. ప్రధానంగా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ పరిధిలో భారీ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా సర్కారు ఉత్తర్వులు జారీ చేయడంతో వీటి రిజిస్ట్రేషన్లు ఊపందుకోనున్నాయి.



## ఆశావహ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం..!

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

ఈ సంవత్సరాంతానికి ఆశావహ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రక్షణ, భద్రత, కీలక టెక్నాలజీ రంగాల్లో భారత్, ఇయు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు ఉభయ నేతలు ప్రతిజ్ఞ చేశారు. వాన్ డెర్ లెయెన్‌తో చర్చల అనంతరం మీడియా ప్రకటన విడుదల చేసిన ప్రధాని మోడీ భారత్, ఇయు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని 'సహజమైనది, సేంద్రీయమైనది'గా, ప్రజాస్వామ్య విలువల్లో 'విశ్వాసం'పై, ఉమ్మడి భావనపై ఆధారపడినదిగా అభివర్ణించారు.ఈ సంవత్సరాంతానికి పరస్పర ప్రయోజనకర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవలసిందిగా తమ బృందాలను ఆదేశించామని ఆయన తెలియజేశారు. వాణిజ్యం, టారిఫ్‌లపై ట్రంప్ ప్రభుత్వ విధానంపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో తీసుకున్న గణనీయమైన నిర్ణయం ఇది. పెట్టుబడుల పరిరక్షణ ఒప్పందం, భౌగోళిక సూచిక (జిఐ)లపై ఒప్పందం కోసం సంప్రదింపులపై ముందుకు సాగేందుకు ఉభయ పక్షాలు చూస్తున్నాయని ప్రధాని తెలిపారు. అనుసంధానతను మోడీ ప్రస్తావిస్తూ,

మిగితా 2వ పేజీలో

# రాష్ట్రానికి కిషన్ రెడ్డి, ఏం సాధించారో చెప్పాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ

**బలగం టీవీ, హైదరాబాద్**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 9 పేజీల లేఖలో ఆయన కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తులను ప్రస్తావించడమే కాకుండా కిషన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు.రాష్ట్ర ప్రాజెక్టుల విషయంలో కిషన్ రెడ్డి పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండగానే చెన్నై, బెంగళూరు మెట్రో విస్తరణకు ఆమోదం లభించిందన్నారు. హైదరాబాద్ మెట్రోపై మాత్రం పలుమార్లు విజ్ఞప్తి చేసినా పురోగతి లేదన్నారు. సబర్మతి, గంగా పునరుజ్జీవనంపై కిషన్‌రెడ్డి పలుమార్లు ప్రకటనలు చేశారని.. మూసీపై ఎందుకు విషం చిమ్ముతున్నారని ప్రశ్నించారు.



అలానే తెలంగాణ అభ్యర్థనలను కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు రేవంత్ రెడ్డి. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించడం కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతని సీఎం అన్నారు. రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారంటూ కేంద్రమంత్రి హోదాలో ఉన్న మీరు వ్యాఖ్యలు చేయడం పూర్తి బాధ్యతా రాహిత్యం అని లేఖలో రాసుకొచ్చారు. తెలంగాణలో 2023, డిసెంబరు 7న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచే పూర్తి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా తమ పాలన సాగుతోందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సీఎం స్పష్టం చేశారు. అంతే కాకుండా తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన హైదరాబాద్ మెట్రోఫేజ్-2, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ పునరుజ్జీవనం, సహా పలు అంశాలలో కేంద్రప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రాజెక్టుల సాధనకు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని కలిసిన విషయాన్ని మీకు గుర్తు చేయాలనుకుంటున్నానని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. ఇక పలు అంశాలను సైతం లేఖలో ప్రస్తావించారు. వాటిలో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ఆలస్యం, కేంద్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి రాసుకొచ్చారు. మూసీ నది పునరుద్ధరణకు కేంద్రం మద్దతు కావాలణి కోరారు. గోదావరి నీటిని మూసీ నదికి అనుసంధానం చేయాలన్న ప్రణాళికతో పాటు నదిని శుద్ధి చేయడానికి చేపట్టే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు అవసరమని పేర్కొన్నారు. కేంద్ర కేబినెట్‌లో కొనసాగుతున్న కిషన్ రెడ్డి, రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణకు ఏమీ సాధించలేకపోయారని ఆరోపించారు.

# పూణే లైంగికదాడి ఘటన. నిందితుని అరెస్ట్

**బలగం టీవీ, పుణె**



స్వర్గేట్ బస్‌స్టాండ్ వద్ద ఆగిఉన్న ఆర్టీసీ బస్సులో 26 ఏళ్ల యువతిపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడుదత్తాత్రే రామ్‌దాస్ గాడేను 75 గంటల పాటు గాలించి గురువారం రాత్రి పోలీస్‌లు పట్టుకున్నారు. మంగళవారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో నేరం జరిగినప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడు. గుణత్ గ్రామానికి చెందిన రామ్‌దాస్‌ను పట్టుకోడానికి పోలీసులు 13 బృందాలు ఏర్పాటు చేశారు. నిందితుడి స్వగ్రామం గుణత్ లోని చెరకు తోడల్లో దాక్కుని ఉండవచ్చని సోదాలు చేశారు. దాదాపు 100 మంది పోలీస్‌సిబ్బంది ఇందులో పాల్గొన్నారు .నిందితుని ఆచూకీ ఇచ్చిన వారికి రూ. లక్ష బహుమతి కూడా ప్రకటించారు. నిందితుడి ఫోటో కూడా విడుదల చేశారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి నిందితుడికి ఆకలేసి ఒక ఇంటికి వెళ్లాడు. ఆ ఇంట్లోని వ్యక్తి నిందితుడిని గుర్తు పట్టి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అరెస్ట్ చేశారు పోలీసులు

నిందితుడు రామ్‌దాస్ అరెస్టుతో నేర చరిత్ర బయటపడింది. 2019లో ఓ టాక్సీ కొనుగోలు చేసిన దగ్గర నుంచి పుణె అహల్యనగర్ మార్గంలో టాక్సీ తిప్పుతున్నట్టు విచారణలో తేలింది. అయితే అప్పటి నుంచి అతడు నగలతో కనిపించిన పలువురు వృద్ధులను తన ట్యాక్సీలో ఎక్కించుకుని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి బెదిరించి, దోపిడీలకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు. నిందితుడిపై దొంగతనం, దోపిడీ, చైన్‌స్నాచింగ్, మొదలైన పలు కేసులు ఉన్నట్టు గుర్తించామన్నారు. 2019 లో ఓ నేరం కేసులో జైలు శిక్ష అనుభవించి ప్రస్తుతం బెయిలుపై బయట ఉన్నట్టు పోలీసులు చెప్పారు. తరచుగా స్వర్‌గేటు బస్టాండ్ వద్ద తిరుగుతూ , అక్కడికి వచ్చిన ప్రయాణికులకు తనకు తానుగా పోలీస్‌గా పరిచయం చేసుకునే వాడన్నారు. యువతిపై లైంగికదాడికి ముందు కూడా తనను పోలీస్‌గా పరిచయం చేసుకొని అక్క అని సంబోధిస్తూ నమ్మించాడని పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటన విషాదాంతం..?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి చేరుకున్న బృందాలు ఎస్ఎకిసి సొరంగంలో సహాయచర్యలు చేపట్టాయి. అయితే సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల కోసం అత్యాధునిక పరికరాలతో గాలింపు చర్యలు చేపట్టగా శక్రవారం కార్మి కుల అమాక్ లభ్యమైనట్లు తెలిసింది. మృత దేహాలను గుర్తించటంలో టీ సు చెందిన నిపుణులు పాత్ర కీలకంగా ఉన్నటు సమాచారం.జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాదాక్టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి కూరుకుపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీ బృందు న్నెట్ను పూర్తిగా స్కాన్ చేసింది. ఈ క్రమంలో ఎన్జీఆర్ జీపీఆర్ సాయంతోటన్నె ల్లో ఐదు అనుమానాన్నన ప్రదేశాలను గు ర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. వారి ఆదూకీని కనుగొని మృతదేహాలను వెలికితీసిందుకు రక్షణ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే ఈ మృతదేహాలను వెలికి తీయదాని కి మరింత సమయం పడుతుందని రిసూ బృందాలు తెలిపాయి. మిగతా ముగ్గురి మ తదేహాల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

మృతదేహాల ఆప్పటికీ ప్రభుత్వం నుంచి మాత్రం అధికారికి ప్రకటన రాలేదు. నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ సైతు సృతదేహాల లభ్యతను ధ్రువీకరించలే రు ఇదంతా ఊహాజనితమేనని శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు గతనెల 22న శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం పనులో పైకప్పు కూలి ప్రమాదం జరిగింది. అప్పట్నుంచే అన్సెల్లో చెస్యూరు అయితే సొరం గంలోని పరిస్థితులు ఏ మాత్రం అనుకూ లంగా లేక దాదాపుగా విభాగాలను రంగంలోకి ఉంచాల్సి వచ్చింది. గ్యాస్ కట్టర్తో బోరింగ్ మెషీన్ శిథిలాలరు తొలగింపు చర్యలు చేపట్టారు మట్టిని లోకోడ్యూల్లోనించిచటకు పంపించారు. వారీ మోటార్లతోఅన్సెల్ నుంచి పీజ్ వాటర్ పంపింగ్ చేశారు. మరోవైపు టీబీఎం దిలా

**సొంతూరికి కార్మికులు..! ఎస్ఎబీసీ టన్సెటిలో జరిగిన ప్రమానంలో**

భమాందోళనకు గురై అక్కడ పని చేస్తున్న వలస కార్మికులు తమ స్వస్థలాలకు తిరుగుప యనమువుతున్నాడు టన్నెల్ ప్రమాదంతో తన కుటుంబ సభ్యులు భయపడుతున్నారని అధికారులకు చెప్పి అక్కడ్నుంచి వెళ్లిపోతున్నా . టన్నెల్ పని చేయాలంటే భయంగా ఉందని చెబుతూ పనులు ముందుకు సాగుతాయో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికీ జార?ండ్ నిహార్ యూపీ, పార్మానా లనుబయల్దేరారు.

# పింకు బుక్ మెయింటెన్ చేస్తున్నాం..

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**బలగం టీవి, హైదరాబాద్**



బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తామని... టైం వచ్చినప్పుడు అందరి సంగతి తేలుస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఈ మేరకు కొల్లాపూర్ మండలం సింగోటంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికంగా ఉన్న లింగాకార లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం కోసం గతంలో కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేస్తే.. ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దగ్గరికి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉంటారని ఆమె తెలిపారు. ఒక ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలు ఇంకొక ప్రభుత్వంలో కొనసాగాలని.. వాటితో ప్రజలకు లాభం జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే క్యాన్సిల్ చేసినటువంటి డబ్బుల్ని తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కోసం జూపల్లి కృష్ణారావు కృషి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆమె అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయన్నారు. నిన్న రాత్రి సాతపూర్ గ్రామంలో ఇవాళ మీటింగ్ కోసం ఫ్లెక్సీ కడుతుంటే బీఆర్ఎస్ కార్యకర్త పరమేష్‌పై దారుణంగా 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కలసి దాడి చేశారన్నారు. సీఎం సొంత జిల్లా అయినప్పటికీ కేసుల విషయంలో పురోగతి లేకపోవడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడకుండా హంతకులకు కొమ్ముగాస్తుందని విమర్శించారు. ఇక జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రిగా వ్యవహారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు నియోజకవర్గంలో పండే మామిడికాయలను దేశంలోని నలుమూలాలతో పాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి జరుగుతాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి మార్కెట్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు.

# ఆశావహ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం..!

(మొదటి పేజీ తరువాయి)

భారత, మధ్య ప్రాచ్య యూరప్ ఆర్థిక కారిడార్ (ఐఎంఇఇసి)ని ముందుకు తీసుకువెళ్లేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. 'ప్రపంచ వాణిజ్యం, సుస్థిర వృద్ధి, సంపద రంగాల్లో సాగేందుకు ఐఎంఇఇసి కారిడార్ దోహదకారి కాగలదని తాను విశ్వసిస్తున్నట్లు మోడీ తెలిపారు. వాన్ డెర్ లెయెన్, ఇతర కమిషనర్ల బృందం భారత పర్యటన 'కని విని ఎరగనటువంటిది' అని ప్రధాని పేర్కొన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, సుస్థిరత, సంపద ప్రాముఖ్యంపై భారత్, ఇయు అంగీకరించినట్లు మోడీ వెల్లడించారు. భారత్, ఇయు భాగస్వామ్యాన్ని పెంచేందుకు, వేగిరపరచేందుకు అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు మోడీ తెలియజేశారు. భారత్‌తో తమ అనుబంధాన్ని కొత్త పుంతలు తొక్కించాలని ఇయు కోరుకుంటున్నట్లు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు లెయెన్ తెలిపారు.

# శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కోరాం."హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు

సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. హైదరాబాద్- బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ గారి సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తాం. దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది. ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయి" అని ముఖ్యమంత్రి గారు తెలిపారు.

# సెబీ కొత్త చీఫ్‌గా తుహిన్ కాంత పాండే



**బలగం టీవి, హైదరాబాద్**

మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్మన్ గా తుహిన్ కాంత పాండే మూడేళ్ల కాలానికి నియమితులయ్యారు. సెబీ ప్రస్తుత చైర్మన్ పర్సన్ మాధవి పురి బచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28న పూర్తి అయ్యింది. దాంతో నూతన చైర్మెన్ ఆమె స్థానంలో మార్చి1 పాండే బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర నియామకాల కమిటీ పాండే పేరును ఆమోదించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, క్యాబినెట్ నియామకాల కమిటీ 1987 బ్యాచ్ ఒడిశా కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన పాండేను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా నియమించింది. ఆయన నియామకం బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు ఉంటుంది. తుహిన్ కాంత్ పాండే సెప్టెంబర్ 2024లో దేశ ఆర్థిక కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరించారు.

ఆర్థిక కార్యదర్శిగా, తుహిన్ కాంత్ పాండే పాత్ర ఆర్థిక మంత్రికి విధానపరమైన విషయాలపై సలహా ఇవ్వడంలో, మంత్రిత్వ శాఖ కార్యకలాపాలను నిర్వహించడంలో కీలకం. పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ముందు ఆయన మంత్రిత్వ శాఖకు ప్రాతినిధ్యం వహించారు. భారతదేశ ఆర్థిక వ్యూహాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఇప్పుడు సెబీ ఛైర్మన్ బాధ్యతలను స్వీకరిస్తారు. ఆర్థిక నిర్వహణ, పరిపాలనలో గొప్ప అనుభవం ఉంది. తుహిన్ కాంత్ పాండేకు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ విభాగం పెట్టుబడి, ప్రజా ఆస్తుల నిర్వహణ విభాగం అధిపతితో సహా అనేక ముఖ్యమైన పదవులలో పనిచేసిన అపారమైన అనుభవం ఉంది. ఎయిర్ ఇండియా చారిత్రాత్మక అమ్మకాన్ని, ఎల్ఐసీ పబ్లిక్ లిస్టింగ్‌ను పర్యవేక్షించడంలో కూడా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు.

# ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే గొప్ప శక్తి సైన్స్..




**-శ్రీ చైతన్య పాఠశాల లో గ్రాండ్ గా సైన్స్ డే వేడుకలు**

**-ఎంఈఓ కృష్ణ అన్నారు.**

**బలగం టీవీ ఎల్లారెడ్డిపేట**

నేషనల్ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం శ్రీ చైతన్య కొంపల్లి-5 బ్రాంచ్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రసాయన శాస్త్ర శాస్త్రవేత్త సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో విద్యార్థులు చేసిన వివిధ ప్రయోగాలను పరిశీలించి చిన్నారుల ప్రతిభను మేధాశక్తిని కొనియాడారు. అనంతరం బ్రాంచ్ ప్రిన్సిపల్ సాయికృష్ణ మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సివి రామన్ అగ్రగన్యుడు అని,ఈయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుకొన్న కారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ దీనికి జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. వైజ్ఞానిక రంగంలో అద్భుత ప్రయోగాలు చేసి వాటిని ప్రదర్శించడం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు సాధ్యమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం జీవీ రమణ రావు,ఆర్ఐ చక్రి,పాఠశాల ప్రిన్సిపల్ సాయికృష్ణ,హాస్టల్ ప్రిన్సిపల్ చందు,అకాడమిక్ జోనల్ కోఆర్డినేటర్ రవి, డీన్ గోవింద్,అసోసియేట్ డీన్ సంపత్ ఐపీఎల్ ఇన్చార్జి శ్రవణ్, ఐకాన్ ఇంచార్జి శివానంద్, సిబ్యాచ్ ఇంచార్జి రణదీప్,ప్రైమరీ ఇన్చార్జి వాసవి , సైన్స్ విభాగానికి సంబంధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా...

**-లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలిలి**

**-హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**



**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. శుక్రవారం వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు.ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని, వివిధ శాఖలకు సంబంధిం చిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని అన్నారు . విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని, మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని అన్నారు . పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని, వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని,దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని,ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జీఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఏ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-కేసీఆర్ హయాంలో అన్ని మతాల వారు పండుగలు ఘనంగా జరుపుకున్నారు**

**-మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ అజ్జు**




**బలగం టీవీ , బోయినిపల్లి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇప్పటివరకు మైనార్టీ శాఖకు మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అజ్జు విమర్శించారు. మహమ్మద్ అజ్జు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు మైనార్టీ డిక్లరేషన్ లో ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేని పరిస్థితి నెలకొందని, షాదీ ముబారక్ చెక్కులు సకాలంలో అందక పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కాబోతున్నా ఇప్పటి వరకు నిధులు కేటాయించలేదని, ఎలాంటి సమీక్ష సమావేశం నిర్వహించలేదని అన్నారు. ఎన్నికల వేళ ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు.ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ముస్లిం సోదరుల కుటుంబాలకు ఎలాంటి బహుమతులు ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని, అన్ని మతాల పండుగలు ఘనంగా జరుపుకునేలా నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

# మట్టిని పిసికే రైతుకు కన్నీటి గోసలను పెట్టించిన కాంగ్రెస్

**-బీఆర్ఎస్ నాయకులు బోల్లి రామ్మోహన్**



**బలగం టీవీ ,తంగళ్లపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామనికి చెందిన సామాన్య రైతు అబ్బాడి రాజిరెడ్డిని అధికారులంతా కలిసి ఒక అక్రమ కేసును బనాయించి ఇటీవల జైలుకు పంపారని తనకు అండగా మేమున్నామని బి ఆర్ఎస్ నాయకులు శుక్రవారం రోజున పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి మాట్లాడుతూ ఒక పక్క పోలీసులు గానీ ఇంకోపక్క అధికారులు కానీ ఎటువంటి కనికరం చూపకుండా అబ్బడి రాజిరెడ్డి ని జైలుకు పంపరని ఒక రైతు చిరకాలంగా తండ్రుల నుంచి దున్నుకుంటున్న భూమిని తన పేరు మీద 2018లో పి ఓ టి చట్టం ప్రకారం అప్పటి రెవిన్యూ అధికారులు ఎమ్మార్వో,వీఆర్వో, ఆర్ఐ వాళ్ళందరు పరిశీలించిన అనంతరం పేరు మార్పిడి జరిగిందని పి ఓ టి చట్టం రాష్ట్రవ్యాప్తంగా అమలయిందని దాని ద్వారానే మార్పులు చేర్పులు జరిగాయని, లావని పట్టా భూములు ప్రభుత్వానికి అవసరం ఉంటే ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉంది కాని రాజకీయ కుట్రతో రాజకీయ కక్షతో వీళ్ళని అరెస్ట్ చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి కానీ ఇలాంటి సామాన్య రైతుల కన్నీటిని పెట్టించద్దని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# టీ.యూ.డబ్ల్యూ.జే (హెచ్-143) మండల కార్యవర్గం ఏకగ్రీవం

**బలగం టీవీ ,తంగళ్ళపల్లి**

టీ.యూ.డబ్ల్యూ.జే (హెచ్-143) తంగళ్ళపల్లి మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీ.యూ.డబ్ల్యూ.జే (హెచ్-143) జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా తెలిపారు.మండల అధ్యక్షుడిగా వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గాదగోని సాగర్,ప్రధాన కార్యదర్శిగా జలగం అనిల్ కుమార్, కోశాధికారిగా కలకుంట్ల శ్రీనాథ్ రావు,సహాయ కార్యదర్శిగా రెడ్డి మల్ల దేవరాజు,సాంస్కృతిక కార్యదర్శిగా మామిడి శెట్టి దినేశ్, ముఖ్య సలహాదారులుగా అందె దేవేందర్,సామల గట్టు ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ఉంటామని త్వరలోనే ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని,యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షుడిని, ప్రధాన కార్యదర్శిని ఘనంగా సన్మానించారు.ఇందులో దుబ్బాక రాజు, కాళికోట చందు, గ్యాదనవేని మధు,రెడ్డి రాజశేఖర్, చెరుకుపల్లి రాకేష్ పాల్గొన్నారు.

# హిందీని రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాము : తమిళనాడు సీఎం స్టాలిన్

**బలగం టీవీ , చెన్నై**

భారతదేశ భాషాపరమైన, సాంస్కృతికపరమైన వైవిధ్యతను నాశనం చేసి, దేశ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్న వారే నిజమైన జాతి వ్యతిరేకులని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ శుక్రవారం విమర్శించారు. హిందీ భాషను బలవంతంగా ప్రజలపై రుద్దడంపై డిఎంకె కార్యకర్తలకు వరుసగా లేఖలు రాస్తూ వస్తున్న ఆయన తన నాల్గవ లేఖలో ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ స్థాపించినప్పటి నుండి పాలక పక్షంలో వున్నా, ప్రతిపక్షంలో కూర్చున్నా పార్టీ ఎప్పుడూ భాషను రక్షించుకునే పోరాటాల్లో అగ్ర భాగాన వుందని చెప్పారు. అందుకే డిఎంకె పోరాటం చేపట్టగానే కేంద్రంలోని పాలకులు భయపడుతున్నారని అన్నారు. 1930ల్లో, 1960ల్లో హిందీ వ్యతిరేక ఆందోళనల కాలం నుండి, హిందీని వ్యతిరేకిస్తూ డిఎంకె నేతలు పార్లమెంట్‌లో ఇచ్చే ప్రసంగాల వరకు వివిధ చారిత్రక సంఘటనలు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హిందీని రుద్దడమనేది సంస్కృతీకరణ, తమిళంపై సాంస్కృతికంగా దాడికి కుట్రఅని విమర్శించారు. ఇది గ్రహించే ద్రవిడ ఉద్యమనం దీనిపై పోరాడుతోందన్నారు. సంస్కృతం బదులుగా ఆలయాల్లో తమిళంలో పూజలు చేసుకోగలమా ? అని మేం ప్రశ్నించినట్లైతే 'తమిళం మాదిరిగా హిందీ కూడా మరో భాష అంతే' అని వాదించే వారి అస్సలు ఉద్దేశ్యం బయటపడుతుందని అన్నారు. అందుకే హిందీని రుద్దడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకించాలనుకుంటున్నామన్నారు.

రాష్ట్రానికి నిధులు విడుదల చేయకుండా, హిందీని రుద్దుతున్న కేంద్రాన్ని ప్రశ్నించడానికి బదులుగా తమిళనాడు బిజెపి నేతలు విచిత్రమైన కారణాలు చెప్పడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉత్తర భారతీయుడు ఎవరైనా మనల్ని హిందీలో తిడితే తమిళులు అర్థం చేసుకోలేరంటూ వారు కారణాలు చెప్పడాన్ని విమర్శించారు. అటువంటి పరిస్థితుల్లో మనవారు తమిళంలో వారిని తిట్టలేరా? అని ప్రశ్నించారు. కానీ ఆత్మగౌరవమనే భావనతో తమిళులు అలా చేయబోరని అన్నారు. ఇక్కడి బిజెపి వారు అసలు ఎలాంటి వారని ఆయన ప్రశ్నించారు. ద్విభాషా సూత్రాన్నే తాము నమ్ముతామని, అదే పాటిస్తామని స్పష్టం చేశారు. కాలం మారుతోంది, హిందీ నేర్చుకోవాల్సిందే అంటే అనుమతించేది లేదు, తమిళం కన్నా హిందీ, సంస్కృతం ప్రాధాన్యంగా నిలిచేందుకు మేం అనుమతించబోమని చెప్పారు. తమ ప్రాణాలను ఒడ్డి అయినా తమిళ భాషను పరిరక్షించుకుంటామని స్పష్టం చేశారు. అదనపు భాషల భారాన్ని విద్యార్థులపై మోపరాదన్నారు. మాతృభాషలో, ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించుకుంటూ సైన్స్, టెక్నాలజీలో నైపుణ్యాల సాధించడంపై వారు దృష్టి పెట్టాలన్నారు.

# ప్రాకిస్ మొదలు పెట్టిన రోహిత్




**బలగం టీవి, హైదరాబాద్**

ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా న్యూజిలాండ్ తో జరగబోయే ఆఖరి లీగ్ మ్యాచ్ కు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండడని ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. గాయం వల్ల అతడు విశ్రాంతి తీసుకుంటున్నాడని కథనాలు వచ్చాయి. అయితే తాజాగా శుక్రవారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలు బయటకు వచ్చాయి. దీంతో అతడు న్యూజిలాండ్ మ్యాచ్ ఆడతాడని కన్ఫామ్ అయిపోయింది.

కేఎల్ రాహుల్ కూడా మాట్లాడుతూ "ఫిట్ నెస్ పరంగా, నాకు తెలిసి అంతా బాగానే ఉన్నారు. ఎవ్వరూ కూడా న్యూజిలాండ్ తో మ్యాచ్ దూరంగా ఉండట్లేదనే నాకు తెలుసు." అని ప్రీ మ్యాచ్ కాన్ఫరెన్స్ లో కేఎల్ రాహుల్ అన్నాడు. దీంతో మహ్మద్ షమీ కూడా న్యూజిలాండ్ తో మ్యాచ్ కు అందుబాటులోనే ఉంటాడని పరోక్షంగా క్లారిటీ ఇచ్చాడు రాహుల్.

# అయ్యో అఫ్ఘనిస్థాన్

- అఫ్ఘానిస్థాన్ ఆశలపై నీళ్లు చల్లిన వరుణుడు..
- వర్షంతో ఆసీస్.. అఫ్ఘానిస్థాన్ మ్యాచ్ రద్దు
- సెమీస్‌కు ఆసీస్ అఫ్ఘానిస్థాన్ సెమీస్‌కు కష్టమే..!




**బలగం టీవి, హైదరాబాద్**

ఛాంపియన్స్ ట్రోఫీలో అఫ్ఘానిస్థాన్ ఆశలపై వరుణుడునీళ్లు చల్లాడు. ఇంగ్లండ్‌పై సంచలన విజయం సాధించిన అఫ్ఘానిస్థాన్ ఆస్ట్రేలియాను కూడా మట్టికరిపించి సెమీస్‌కు వెళ్లాలనుకుంది. అయితే లాహోర్ లో వర్షం కురవడంతో మాచ్ రద్దయింది. దాంతో ఆస్ట్రేలియా జట్టు సెమీఫైనల్లో ప్రవేశించింది.

మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన అఫ్ఘన్ టీమ్ 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే, లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా 12.5 ఓవర్లలో 1 వికెట్ కు 109 పరుగులు చేసి పటిష్ఠస్థితిలో ఉన్న వేళ వరుణుడు అడ్డం తగిలాడు. అప్పటికి క్రీజులో ట్రావిస్ హెడ్ 59, కెప్టెన్ స్టీవ్ స్మిత్ 19 పరుగులతో ఆడుతున్నారు. వర్షం వల్ల నిలిచిన మ్యాచ్ మళ్లీ ప్రారంభం కాలేదు. వర్షం ఎంతకీ తగ్గకపోగా, డీఎల్ఎస్ వర్తింపజేసేందుకు కూడా అవకాశం లేకపోవడంతో మ్యాచ్ రద్దు చేశారు. ఈ మ్యాచ్ రద్దు కావడంతో ఆస్ట్రేలియా, అఫ్ఘన్ జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. మొత్తం 4 పాయింట్లతో ఆసీస్ సెమీస్ లో అడుగుపెట్టింది. మరోవైపు, అఫ్ఘనిస్థాన్ కు కూడా సెమీస్ అవకాశాలు కష్టంగా ఉన్నాయి. శనివారం దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ లో ఇంగ్లండ్ జట్టు 207 పరుగుల భారీ తేడాతో గెలిస్తే... దక్షిణాఫ్రికా రన్ రేట్ అఫ్ఘన్ రన్ రేట్ కంటే దిగువకు పడిపోతుంది. అప్పుడు గ్రూప్-బి నుంచి రెండో జట్టుగా అఫ్ఘనిస్థాన్ సెమీస్ బెర్తు దక్కించుకుంటుంది. ఈ గ్రూప్ నుంచి ఇంగ్లండ్ ఇప్పటికే ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే.

## పీఎస్ఎల్ షెడ్యూల్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

పీఎస్ఎల్(పాకిస్థాన్ సూపర్ లీగ్) 2025 షెడ్యూల్ ను ప్రకటించింది. ఏప్రిల్ 11న జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇస్లామాబాద్ యునైటెడ్.. లాహోర్ ఖలందర్స్ తో తలపడనుంది. ఈ లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్ లు జరుగుతాయి. దీని తర్వాత.. క్వాలిఫైయర్, ఎలిమినేటర్ 1, ఎలిమినేటర్ 2 మ్యాచ్ లు వరుసగా మే 13, మే 14, మే 16 తేదీలలో జరుగుతాయి. పీఎస్ఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ మే 18,2025న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ లాహోర్ వేదికగా.. మే 18న జరగనుంది. ఈ టోర్నమెంట్ లో రావల్పిండి మైదానం మొత్తం 11 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుండగా.. లాహోర్ లోని గడాఫీ స్టేడియం 13 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. కరాచీ, ముల్తాన్ లు చెరో 5 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025.. ఐపీఎల్ 2025తో పోటీ పడనుంది. ఎందుకంటే ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి మే 25 వరకు జరగనుంది.


## శ్రీ విష్ణు 'మృత్యుంజయ్' టైటిల్ టీజర్ విడుదల



**బలగం టీవి, హైదరాబాద్**

ప్రస్తుతం శ్రీ విష్ణు చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి 'మృత్యుంజయ్'. షా కిరణ్ దర్శకుడు. రమ్య గుణ్ణం సమర్పణలో లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను శుక్రవారం శ్రీ విష్ణు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. టైటిల్ టీజర్‌ను గమనిస్తే వాయిస్ ఓవర్‌లో 'గేమ్ ఓవర్ జయ్' అనే డైలాగ్ వినిపిస్తోంది. శ్రీవిష్ణు ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించిన సన్నివేశాలు టీజర్‌లో ఉన్నాయి. ఇందులో హీరోని ఇన్వెస్టిగేటర్‌గా, ఖైదీగా చూడవచ్చు. ఇక చివర్లో 'నేను చెప్పే వరకు గేమ్ ఫినిష్ కాదు' అనే డైలాగ్‌తో ఆయన పాత్ర ఔచిత్యం తెలుస్తుంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విద్యాసాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి కాలభైరవ సంగీతం సమకూరుస్తుండగా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. మనీషా.ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

# దిగ్గజ నటుడు ఉత్తమ్ మొహంతీ మృతి



**బలగం టీవి, హైదరాబాద్**

సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ ఒడియా నటుడు ఉత్తమ్ మొహంతీ 66 ఏళ్ళ వయసులో కన్నుమూశారు. కొంతకాలంగా లివర్ సిర్రోసిస్ వ్యాధితో బాధపడుతున్న ఆయన గురుగ్రామ్‌లోని మెడాంటా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఫిబ్రవరి 27 రాత్రి కన్నుమూశారు. ఇక ఉత్తమ్ మరణవార్త తెలుసుకున్న ఆయన అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1977లో అభిమాన్ చిత్రంతో ఒడియా సిని పరిశ్రమలో తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు ఉత్తమ్ మొహంతీ. నటుడిగా రాణిస్తూ.. 1980, 90లలో అగ్ర నటుడిగా ఒక వెలుగు వెలిగారు. తన 50 ఏండ్ల సినీ కెరీర్‌లో దాదాపు 135కి పైగా సినిమాల్లో నటించారు. ఇందులో ఒడియాతో పాటు బెంగాలీ, హిందీ చిత్రాలు ఉన్నాయి. మొహంతీ భార్య అపరాజితతో పాటు అతడి కుమారుడు బాబుషాన్ కూడా ఒడియా సినిమా పరిశ్రమలో ప్రసిద్ధ నటులు. ఉత్తమ్ మొహంతీ మరణవార్తపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందిస్తూ.. ఉత్తమ్ మొహంతీ మరణం ఒడియా కళా ప్రపంచానికి తీరని నష్టం అంటూ అభివర్ణించారు. మరోవైపు ఉత్తమ్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ఒడిషా ప్రభుత్వం నిర్ణయించింది.

## జీవీ ప్రకాశ్ కుమార్ 'కింగ్‌స్టన్' ట్రైలర్ విడుదల




**బలగం టీవి, హైదరాబాద్**

ఏఆర్ రెహమాన్ మేనల్లుడు, తమిళ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌స్టన్'. ఈ సినిమాలో దివ్య భారతి హీరోయిన్‌గా నటిస్తుండగా.. కమల్ ప్రకాశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. మార్చి 07న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ఈ ట్రైలర్‌ను చూస్తుంటే సముద్ర తీర గ్రామం చుట్టూ తిరిగే కథతో ఈ సినిమా రూపొందించినట్లు తెలుస్తుంది. తూత్తుకుడి సమీపంలోని సముద్రంలో ఒక ప్రదేశం శాపగ్రస్తమై ఉంటుంది. చేపలు పట్టడానికి అటు వెళ్లిన ప్రజలు అక్కడే మయమై పోవడం.. వారికోసం వెళ్లిన జనాలు కనిపించకుండా పోవడం జరుగుతుంది. అయితే దేవుడు అంటే నమ్మకం లేని కింగ్‌స్టన్ (జీవీ ప్రకాశ్ కుమార్) అసలు అక్కడ ఉన్న రహస్యం ఏంటి అని కనిపెట్టడానికి వెళతాడు. అయితే కింగ్‌స్టన్ అక్కడికి వెళ్లిన అనంతరం జరిగిన పరిస్థితులు ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. జీవీ ప్రకాశ్ కుమార్, దివ్యభారతితో పాటు చేతన్, అళగం పెరుమాళ్, ఎలాంగో కుమారవేల్, సాబుమోన్ అబ్దుసమద్, ఆంటోని, అరుణాచలేశ్వరన్, రాజేష్ బాలచంద్రన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీ స్టూడియోస్ అండ్ ప్యారాలల్ యూనివర్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

## సిద్ధార్థ్‌కు నాకు అసలు పడదు

- థమన్

**బలగం టీవి, హైదరాబాద్**

'బాయ్స్' సినిమా టైంలో తనకు నటుడి సిద్ధార్థ్‌కి అసలు పడకపోయేదని సంగీత దర్శకుడు థమన్ వెల్లడించాడు. ఆది పినిశెట్టి కథానాయకుడిగా శుక్రవారం విడుదలైన తాజా చిత్రం శబ్దం . ఈ సినిమాకి అరివళగన్ దర్శకత్వం వహించగా.. థమన్ సంగీతం అందించాడు.రీసెంట్‌గా ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్న థమన్ నటుడు సిద్ధార్థ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థమన్ మాట్లాడుతూ.. ఈ సినిమా దర్శకుడు అరివళగన్ నాకు బాయ్స్ సినిమా అప్పటినుంచి తెలుసు. దర్శకుడు శంకర్ సార్ నన్ను చూసుకోమని అరివళగన్‌కి అప్పగించాడు. దీంతో మేమిద్దరం అప్పటినుంచి ఫ్రెండ్స్ అయ్యాం. అయితే ఈ సినిమా టైంలో నాకు సిద్ధార్థ్ గాడికి నాకు అసలు పడేది కాదు. వాడికంటే నేనే అప్పుడు ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకున్న. దీంతో ఒకసారి నా దగ్గరికి సిద్ధార్థ్ వచ్చి నేను హీరో అన్నాడు. అయితే ఏంటి నేను ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నా అనేవాడిని. అంతేగా కుండా.. సిద్ధార్థ్ కారవాన్‌లో ఉన్నప్పుడు కరెంటు ఆపేవాడిని. నీళ్ల పైప్ కట్ చేసే వాడిని అంటూ చెప్పుకోచ్చాడు.




## మణికొండలో ఘోర అగ్ని ప్రమాదం..

**- ముగ్గురు మృతి**

**బలగం టీవీ , హైదరాబాద్**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రెండంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో మొదటి అంతస్తు వరకు దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది.. మొదటి అంతస్తులో చిక్కుకున్న పలువురిని స్థానికుల సహాయంతో కాపాడారు. భవనం పైనుంచి తాళ్ల సహాయంతో పలువురిని రెస్క్యూ చేశారు.. అయితే దట్టమైన పొగ కారణంగా ఊపిరాడక ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.